క్లుప్తంగా

బకాసురుడి వధ



బలిబండిపై ఊరేగుతున్న భీమసేనుడి వేషధారి

చిన్నమండెం : మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామం మల్లూరు దేవస్థానం వద్ద జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా బుధవారం బకాసురుడి వధ ఘట్టాన్ని హరికథ నాటకం ద్వారా వీక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బలిబండ కార్యక్రమాన్ని భీమసేనుడి వేషధారి ద్వారా నిర్వహించారు. బకాసురుడి వధతో మహాభారతం యజ్ఞంలో ప్రధాన ఘట్టం పూర్తయింది. ఈ ఘట్టాన్ని వీక్షించేందుకు పెద్ద ఎత్తున సమీప ప్రాంతాల ప్రజలు హాజరయ్యారు.

యుద్ధప్రాతిపదికన సౌకర్యాలు కల్పించాం



జగనన్న కాలనీలో నీటి కుళాయిలను ప్రారంభిస్తున్న ఉప సర్పంచ్

పెనగలూరు : మండల కేంద్రమైన పెనగలూరు వైఎస్సార్ జగనన్న కాలనీలో బుధవారం వీధి కుళాయిలను ఎంపీడీఓ వరప్రసాద్‌తో కలిసి ఉప సర్పంచ్ జేపూరి చిన్నవెంగల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలలో యుద్ధప్రాతిపదికన సౌకర్యాలు కల్పించామన్నారు. అంతకుముందు ఎంపీడీఓ వరప్రసాద్ మాట్లాడుతూ జగనన్న కాలనీలో సౌకర్యాలన్నీ పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ గంగిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమణ, హౌసింగ్ ఏఈ హరిప్రసాద్, సెక్రటరీ సుబ్బరాయుడు, సచివాలయ సెక్రటరీ సురేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయండి

రామాపురం : జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేయాలని మండల మాజీ ఎంపీపీ, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గడికోట జనార్దన్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ కర్లపు విశ్వనాథరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వారు మాట్లాడుతూ త్వరితగతిన ఇళ్లు పూర్తయ్యేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు అయోధ్యపురం నాగభూషన్‌రెడ్డి, వెంకటరెడ్డి, భూమారపు రామానుజులు, బసిరెడ్డి, రఘు, నాగేంద్రరెడ్డి, హౌసింగ్ డీఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ చేయండి

సిద్దవటం : మండలం లోని బొగ్గిడివారిపల్లె గ్రామంలో రెండు నెలలుగా రేషన్ బియ్యం అందలేదని గ్రామస్తులు చెబుతున్నారు.ప్రతి ఇంటికి రేషన్ సరఫరాచేసే వాహనం కూడా రావడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి రేషన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కనుల పండువగా కల్యాణం



కల్యాణం అనంతరం ఉత్సవమూర్తులు

రాజంపేట రూరల్ : శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా కల్యాణోత్సవాలను కనుల పండువగా నిర్వహించుకుంటున్నారు. మండల పరిధిలోని వెంకటరాజంపేట గ్రామంలో బుధవారం కల్యాణాన్ని పురస్కరించుకుని సీతారాముల ఉత్సవ విగ్రహాలను అలంకరించి ప్రత్యేక ఆసనంపై కొలువుదీర్చారు. అనంతరం వేదుకగా కల్యాణం జరిపారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. తదనంతరం వసంతోత్సవం, గ్రామోత్సవం చేశారు.

వైభవంగా పటాలమ్మ ఊరేగింపు



గుంతయంబాడిలో పటాలమ్మ ఊరేగింపు

రామసముద్రం: రామసముద్రం –పుంగనూరు ప్రధాన రహదారి మార్గంలోని వనగానిపల్లె సమీపంలో ఉన్న శ్రీపటాలమ్మ అమ్మవారి ఊరేగింపు మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. బళ్లారి డ్రమ్ములు, బ్యాండు వాయిద్యాల నడుమ వనగానిపల్లె, జోగిండ్ల, గుంతయంబాడి , కుప్పనపల్లె, దిగువపల్లె, ఎటవాకిలి, పత్తెమ్మగారిపల్లె గ్రామాల్లో ఘనంగా ఊరేగించారు.

సంక్షేమానికి ప్రజాదీవెనలు పుష్కలం

- జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమానికి అనూహ్య స్పందన
- పథకాల ద్వారా లబ్ధి పొందామంటూ అభిప్రాయం తెలుపుతున్న ప్రజలు
- ప్రతి ఇంటి తలుపు తడుతున్న ప్రజాప్రతినిధులు, గృహసారథులు



సంబేపల్లి : స్టిక్కర్లను అందజేస్తున్న నాయకులు

నందలూరు(రాజంపేట) : అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా జగనన్న పాలన కొనసాగుతోందని ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం టంగుటూరులో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమంతో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న పనులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ప్రజాదీవెనలు ముఖ్యమంత్రికి పుష్కలంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మైనుద్దీన్, జేసీఎస్ కన్వీనరు కలీం, టంగుటూరు సచివాలయాల కన్వీనరు షేక్‌షావలి, మంచా మురహరి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాఘవరెడ్డి, లక్ష్మీనరసయ్య, సయ్యద్ అమీర్, నడివీధి సుదాకర్, తుమ్మల శ్రీధర్‌గౌడ్, ఓర్సు శ్రీనుతోపాటు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

ఒంటిమిట్ట(సిద్దవటం): పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఒంటిమిట్ట సర్పంచ్ కత్తి సుజాత అన్నారు. మండల కేంద్రంలో సర్పంచ్ కత్తి సుజాత ఆధ్వర్యంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ఒంటిమిట్టలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసి సంక్షేమ పథకాల గురించి వివరించి వారికి 5 ప్రశ్నలు వేసి సమాధానాలు తెలుసుకొని నమోదు చేశారు. అంతేగాకుండా ఇంటి యజమాని అనుమతితో ఇంటికి స్టిక్కర్‌లను అంటించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ రఘురామ్‌రెడ్డి, మహిళలు, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు

సంబేపల్లె : మండల పరిధిలోని పీఎన్ కాలనీలో గ్రామంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో బుధవారం జగనన్న నువ్వే మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా జేసీఎస్ మండల కన్వీనర్ వడ్డి వెంకటరమణారెడ్డి గ్రామ సర్పంచ్ మోహన్, వాసుదేవరెడ్డిలతో కలిసి గడప గడపకు వెళ్లి స్టిక్కర్లను అతికించారు. అనంతరం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అని తెలిపారు. కార్యక్రమంలో వలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.

రామాపురంలో..

రామాపురం : మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలో బుధవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు గడప గడపకు వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో జెడ్పీటీసీ వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర బీసీ సంఘం డైరెక్టర్ ఆంజనేయులు, సర్పంచ్ నాగభూషన్‌రెడ్డి, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటింటికివెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందిన విధానాన్ని వివరించారు. 2024లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి సీఎం చేసుకోవడం మన అందరి బాధ్యతని ప్రజలకు తెలియజేశారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : మండల పరిధిలోని పుల్లంపేట గ్రామంలో బుధవారం సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మకం, మా భవిష్యత్తు నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గృహసారథి, కన్వీనర్లు, కార్యకర్తలు కార్యక్రమాన్ని అట్టహాసంగా చేయాలన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందాయా లేదా, ప్రజలు ప్రభుత్వంపై ఏ విధంగా స్పందిస్తున్నారు. సంక్షేమ పథకాలు అందని వారికి ఏ విధంగా అందజేయాలో గృహసారథులకు వివరించారు. స్టిక్కర్లను యజమాని అనుమతితోనే అతికించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు బోగా పార్థసారథి, బేకీ మణి, వైఎస్సార్‌సీపీ నాయకులు మడగలం శ్రీను, కార్యకర్తలు, గృహసారథులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లెలో..

లక్కిరెడ్డిపల్లె : ప్రజల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని ఎంపీటీసీ, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ లక్ష్మినారాయణ, గ్రామ సచివాలయ కన్వీనర్ శంకర్ రెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ మల్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లె మండలంలోని బి.యర్రగుడి గ్రామ పంచాయతీలోని నల్లగుట్టపల్లె, మాలపల్లెలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడప వద్దకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాల అమలుపై ఆరాతీశారు. అలాగే గత టీడీపీ ప్రభుత్వ పాలన గురించి, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పాలనపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తోటిరెడ్డి గోపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, శివమల్లప్పనాయుడు, ఆదినారాయణ, సురేందర్, శ్రీనివాసులు, గృహ సారథులు దొరబాబు, వలంటీర్లు రెడ్డమ్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురంలో..

పెనగలూరు : ఎస్ఆర్ పురం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని జెడ్పీటీసీ సుబ్బరాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఎస్ఆర్ పురం సర్పంచ్ సుజాత, మహేష్, గృహసారథులు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు శివయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

గాలివీడులో..

గాలివీడు : గాలివీడు- 3 సచివాలయం పరిధిలో మా నమ్మకం నువ్వే జగనన్న-జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా బుధవారం గాలివీడు మండల వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ ఎస్.ఖాదర్ మొహిద్దీన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు జగనన్నకు తోడుగా ఉంటూ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి అండగా నిలవాలన్నారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు గురించి పలు ప్రశ్నాలు వేశారు. అనంతరం స్టిక్కర్లను అతికించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పుల్లంపేట : కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, జేసీఎస్ కన్వీనర్లు, గృహసారథులు



ఒంటిమిట్ట : జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న ఒంటిమిట్ట సర్పంచ్ సుజాత



రాజంపేట : నందలూరు మండలంలో ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో..



గాలివీడు : వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమం

సమసమాజ స్థాపనే జగనన్న ఆశయం

అనంతరాజుపేట- 2లో గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వవిప్ కొరముట్ల



సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, సమసమాజ స్థాపనే ముఖ్యమంత్రి జగనన్న ఆశయమని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అనంతరాజుపేట-2 సచివాలయం పరిధిలో ఫారం ఎస్టీ కాలని, రామయ్యపాలెం ఎస్టీకాలనిలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా గ్రామంలో గ్రామప్రజలు బాణసంచా పేల్చి గజమాలతో కొరముట్లకు ఘనస్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ప్రతి గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అమలు తీరు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన జీవితం అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనులు నిర్వహిస్తోందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి గ్రామ సచివాలయానికి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ నిధులతో గ్రామాలలో అభివృద్ధి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు పులి సునీల్‌కుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, ముప్పాల హేమనవర్మ, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ, సర్పంచ్ పెంచలమ్మ, ఎంపీటీసీలు జనార్దన్‌రాజు, బండారు మల్లికార్జున, మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, వినోద్‌ఖన్నా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బంగ్లామిట్ట ఎస్టీ కాలనిలో బోరు ఏర్పాటు

మండలంలోని బొజ్జవారిపల్లె పంచాయతీలోని బంగ్లామిట్ట ఎస్టీకాలని వద్ద 90 మందికి గతంలో ప్రభుత్వం భూములు పంపిణీ చేసింది. అయితే ఈ భూములకు గాను నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న రైతులు బోర్లు వేయించమని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం స్పందించిన ఆయన ఆ 90 ఎకరాలకు 5 బోర్లు ఏర్పాటు చేసి ఆ భూముల్లో నిత్యం రైతులు పంటలు సాగుచేసుకునేలా చేస్తానని చెప్పినట్టు రైతులు ఆనందం వ్యక్తంచేశారు. బుధవారం బోరు వేయించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. మరో కార్యక్రమంలో పట్టణంలోని నూతనంగా నిర్మించిన గల్లా హాస్పిటల్స్‌ను బుధవారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ప్రారంభించారు.

14న నందలూరులో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

హాజరుకానున్న ఎమ్మెల్యే, ఎంపీ, జెడ్పీ చైర్మన్‌లు



మాట్లాడుతున్న సూర్యనారాయణ

నందలూరు(రాజంపేట) : కడప – రేణిగుంట హైవే సమీపంలో బస్టాండు సర్కిల్‌లో నందలూరు నడిబొడ్డులో తొలిసారిగా (అంబేడ్కర్ సర్కిల్)లో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ ఈనెల 14న నిర్వహిస్తున్నట్లు నాగిరెడ్డిపల్లె అర్బన్ సర్పంచ్, విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షుడు జంబు సూర్యనారాయణ, ఎస్సీ సెల్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పెనుబాల నాగసుబ్బయ్య, దళిత మహాసభ రాష్ట్ర నాయకుడు ఆర్ముగం విశ్వనాథ్ తెలిపారు. బుధవారం రాత్రి నందలూరు అంబేడ్కర్ సర్కిల్‌లో విలేకర్లతో వారు మాట్లాడుతూ అంబేడ్కర్ సర్కిల్‌లో విగ్రహావిష్కరణకు రాజంపేట లోక్‌సభ సభ్యుడు మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డిలు హాజరవుతారన్నారు. ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి నేతృత్వంలో జరిగే అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే వివిధ దళిత మేధావులు, దళిత సంఘాల నాయకులు ఆహ్వానిస్తున్నామన్నారు. అంబేడ్కర్ అందరివాడన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ దళిత నాయకుడు కాకి చంద్ర, పలువురు దళిత నాయకులు, దళిత ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



బహుమతిని అందజేస్తున్న దృశ్యం

పుల్లంపేట : మండల పరిధిలోని టి.కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో హిందీ సుప్రసిద్ధ కవి శ్రీమాఖన్ లాల్ చదుర్వేది జయంతి సందర్భంగా దేశభక్తి హిందీ గీత్ ప్రతి యోగిత కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పిల్లలలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు బాగా ఉపయోగపడతాయన్నారు. హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ మాట్లాడుతూ హిందీ దేశభక్తి గేయాలు మనసుకు బాగా హత్తుకుంటాయని తెలిపారు. సారే జహాసే అచ్చా, మా తురేుు సలాం, ఏ మేరే వతన్ కే లోగో, హింద్ దేశ్‌కే నివాసి తదితర పాటలు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రప్ప, శివప్రసాద్, ఆవుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రామరాజ్యంలా వైఎస్ జగన్ పాలన

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



మహిళలకు పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెం : రామరాజ్యంలా సీఎం జగన్ పాలన సాగుతోందని వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం చిన్నమండెం మండలం దేవగుడిపల్లె గ్రామంలోని రాజీవ్‌కాలనీ, హరిజనవాడ, జల్లావాండ్లపల్లె, కొండమూలలలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ, ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ ప్రజలను ఆప్యాయంగా పలుకరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హతే ఆధారంగా ప్రజల చెంతకే సంక్షేమం, అభివృద్ధి పథకాలను అందిస్తున్నారన్నారు. అనంతరం దేవనాథరెడ్డి మాట్లాడుతూ జనరంజకంగా జగన్ పాలన సాగుతోందన్నారు. దళితోద్ధారకుడు సీఎం జగన్ దేవగుడిపల్లె కాలనీలో నాయకులకు ఇంటింటా అపూర్వ స్వాగతాలు లభించాయి. దళిత మహిళలు, ప్రజలు కర్పూర హారతులు పట్టి, గజమాలలు వేసి ఆత్మీయంగా తమ ఇళ్ల వద్దకు ఆహ్వానించారు. జగనన్న పాలనలో తమకు నేరుగా ఎవరి సిఫారసు లేకుండానే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దళితుల సంక్షేమం, అభివృద్ధికి జగనన్న చిత్తశుద్ధితో కృషి చేస్తూ దళితోద్ధారకుడిగా పేరొందారంటూ హరిజనవాడ వాసులు శ్రీకాంత్‌రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు దళితులలో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారని మాట్లాడి తమను అవమానించారని వారు గుర్తు చేశారు. తామెప్పుడూ జగన్ వెంటే నడుస్తామని ఈ సందర్భంగా హరిజనవాడ వాసులు శ్రీకాంత్‌రెడ్డికి స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అమృతమ్మ, ఎంపీటీసీ రమణ, బాబురెడ్డి, భాస్కర్‌రెడ్డి, జయశంకర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, చంద్ర, రాజా, కృష్ణారెడ్డి, నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, మండల ఉపాధ్యక్షుడు ఏజాస్ అలీఖాన్, సర్పంచ్ నజీర్ అహమ్మద్, గోపి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చుక్కా అంజనప్ప, కో–ఆప్షన్ సభ్యుడు గౌస్‌సాబ్, ఎంపీటీసీలు రమేష్, రమణ, శ్యామ్, వెంకటప్పనాయుడు, రెడ్డప్ప, సర్పంచులు జగన్నాథరెడ్డి, లోకేశ్వరరెడ్డి, దామోదర్, లక్ష్మీరెడ్డి, అఫ్రోజ్, మాజీ సర్పంచ్ సలీం, వైసీపీ నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో..

రాయచోటి : పేదవారి ఆకలి విలువ తెలుసుకోవడమే రోజా ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మండీల వద్ద నజీరియా మసీదులో ముస్లిం సోదరులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. పండ్ల మండీలలో ఎస్.అన్వర్ బాషా (అంగూర్ భాయి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, షబ్బీర్, గౌహ ఖాన్, ఎస్ఎస్‌పీఎస్ రిజ్వాన్, ఎస్‌పీఎస్ జబీవుల్లా, అన్నా సలీం, రియాజ్ రెహమాన్, కలకడ మియా, సుగవాసి శ్యామ్, జానం రవీంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భూ రక్ష పథకంతో భూములకు రక్షణ



గాలివీడు: రీసర్వే హద్దు రాయిని పాతిన తహసీల్దార్ దైవాదీనం, సర్పంచ్ చెన్నకేశవరెడ్డి



సిద్దవటం: ఎస్. రాజంపేటలో సర్వే రాళ్లను పాతుతున్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది

గాలివీడు : వైఎస్సార్, జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్షణ పథకం రైతుల భూములకు రక్షణగా నిలుస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషణ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గోపనపల్లె గ్రామంలో గుర్రప్ప స్వామి ఆలయం వద్ద భూ రీసర్వే హద్దు రాయిని తహసీల్దార్ దైవాదీనం, గోపనపల్లె సర్పంచ్ కామసాని చెన్నకేశవరెడ్డి, రీసర్వే డీటీ, సర్వేయర్‌తో కలిసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషన్ రెడ్డి పాతారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక సర్వే సాంకేతికతలతో సమగ్ర సర్వేని సీఎం జగన్‌మోహన్ రెడ్డి చేపడుతున్నారని తెలిపారు. సమగ్ర సర్వేతో భూ వివాదాలు పరిష్కారమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో వాటర్ షెడ్ చైర్మన్ నల్లాబత్తుని రమణరెడ్డి, వైస్ చైర్మన్ మహబూబ్ బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు అయ్యప్ప, నజీర్, జయరాం, నల్లాబత్తుని వెంకటరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటం : మండలంలోని ఎస్.రాజంపేటలో బుధవారం వైఎస్ఆర్, జగనన్న- 2022 భూ రక్ష సర్వే రాళ్లను పాతినట్టు తహసీల్దారు శంకర్‌రావు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ల్యాండ్ సర్వే రికార్డు అధికారి ప్రభాకర్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఎస్. రాజంపేట గ్రామాన్ని గతంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి రీ సర్వే పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం హద్దురాళ్లు పాతుతున్నామని చెప్పారు. గ్రామానికి 582 సర్వే రాళ్లు రావాల్సి ఉండగా 552 వచ్చాయన్నారు. మొదటి హద్దురాయిని జంగిటి రాజేంద్రప్రసాద్ అనే రైతుకు చెందిన పొలంలో పాతామన్నారు. ఇప్పటి వరకు 65 రాళ్లను పాతారు. కార్యక్రమంలో మండల డిప్యూటీ సర్వేయర్ సుధాకర్, సర్పంచ్ షాలిని, ఎంపీటీసీ నాగిని, వీఆర్‌ఓ ధనలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకుడు శివారెడ్డి, విలేజ్ సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

‘మేడాపై దుష్ప్రచారం చేస్తే ఊరుకోం’



మాట్లాడుతున్న జనార్దన్‌రెడ్డి

ఒంటిమిట్ట : నియోజకవర్గ ప్రజల్లో రాజంపేట ఎమ్మెల్యే మేడాకు ఉన్న అభిమానం చూసి కొంత మంది నీచులు ఓర్వలేక ఆడుతున్న కుట్రలో భాగమే వాల్‌పోస్టర్ల దుష్ప్రచారం అని ఒంటిమిట్ట మండల వైస్ ఎంపీపీ గెడ్డం జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక హరితా హోటల్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిపై చెడ్డ పేరు తీసుకురావాడానికి చేసిన కుట్రే ఈ వాల్‌పోస్టర్ల దుష్ప్రచారం అన్నారు. కేవలం ఆయన ఎదుగుదలను ఓర్వలేక కొందరు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఎవరికి ఏ సమస్య వచ్చిన తక్షణమే స్పందించే మేడాపై ఇలాంటి పనులు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇలాంటి నీచమైన పనులు చేసిన వారిపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ దున్నూతల రఘురాంరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆచుపల్లి వెంకటరెడ్డి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులను ఆదుకుందాం



న్యూట్రీషన్ కిట్లను అందజేస్తున్న డాక్టర్ రియాజ్ బేగ్

లక్కిరెడ్డిపల్లె : క్షయ వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలని దేవలంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రియాజ్ బేగ్ పేర్కొన్నారు. క్షయవ్యాధి నిశ్చయ పోషణ ఆహార కార్యక్రమంలో భాగంగా బుధవారం క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రీషన్ ఫుడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలోనైనా క్షయ వ్యాధిగ్రస్తులంటే వారికి నెలకు సరిపోయే పోషకాహార పదార్థాలను, అలాగే ఉచిత మందులను అందజేస్తామన్నారు. ప్రతి ఒక్క క్షయ వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఇప్పటికే మండలంలో పది మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్య సిబ్బంది దత్తత తీసుకున్నారని, ఇంకా ఎవరైనా ఉంటే ఆస్పత్రిలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రఫీ, ఎంపీహెచ్ఈఓ దేవదానం, క్షయవ్యాధి సూపర్‌వైజర్ హరి, స్టాఫ్ నర్స్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

19న హార్సిలీహిల్స్ టౌన్‌షిప్ కమిటీ సమావేశం

బి.కొత్తకోట:ఈనెల 19న మండలంలోని హార్సిలీహిల్స్‌పై టూరిజం కాన్ఫరెన్స్ హాలులో హార్సిలీహిల్స్ టౌన్‌షిప్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు మదనపల్లె ఆర్డీఓ, కమిటీ చైర్మన్ ఎంఎస్. మురళీ బుధవారం తెలిపారు. కొండపై చేపట్టదలచిన అభివృద్ధి పనులు, ప్రతిపాదనలు, జరుగుతున్న పనులపై సమీక్షించడం, సమస్యలపై చర్చించి పరిష్కార చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సమావేశం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతుందని, సంబంధిత శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

ప్రశాంతంగా పాలేటి గంగమ్మ జాతర

కురబలకోట: మండలంలోని తెట్టు పాలేటి గంగమ్మ మూడు రోజుల జాతర ప్రశాంతంగా సాగింది. బుధవారం తిరునాల జోరుగా సాగింది. వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున జనం తరలి వచ్చారు. మంగళవారం రాత్రి వివిధ గ్రామాల నుండి చాందినీ బండ్లు తరలి వచ్చాయి. ఆలయ కమిటీ చైర్మన్ పూజారి అంజి ఆధ్వర్యంలో తెట్టు వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొరివి జగన్నాథరెడ్డి వెంట రాగా ఆగ్రామ సర్పంచ్ నులక మనోహర్ రెడ్డి అమ్మవారికి సంప్రదాయ బద్ధంగా సారెను సమర్పించారు.

భక్తిశ్రద్ధలతో విశ్వేశ్వరుడికి ఏకాంత సేవ

కడప కల్చరల్ : కడప నగరం మోచంపేటలోని శ్రీ ప్రసన్న విశ్వేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి, అమ్మవార్లకు ఏకాంత సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రవిశంకర్ బృందం కడప గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఈఓ ఎ.శ్రీధర్ పర్యవేక్షణలో స్వామి, అమ్మవార్లను కనుల పండువగా అలంకరించారు. పూలతో ఏర్పాటు చేసిన శయ్యపై పవళింపజేశారు. మహిళా భక్తులు వింజామర సేవ నిర్వహించారు. పలు రకాల పండ్లు, తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పించారు. పూజలనంతరం హాజరైన భక్తులకు వాటిని ప్రసాదంగా అందజేశారు.

రైతు సమస్యలపై ఆందోళనలు

కడప వైఎస్ఆర్ సర్కిల్ : రాష్ట్రంలో రైతుల సమస్యలపై దశల వారీ ఆందోళనలు చేపడతామని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యంవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఏపీ రైతు సంఘం జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు పెండింగ్‌లో ఉన్న పంటల బీమాను తక్షణం ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. 2022 ఖరీఫ్, రబీ సీజన్‌లో నష్టపోయిన రైతులకు పంటల బీమాను విడుదల చేయాలన్నారు. పసుపు క్వింటాకు రూ.15 వేలు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం నాయకులు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.